సీపీఐ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు పరిధి శ్రీహరిపురం పార్కులో, కోరమండల్ ఎరువుల కర్మాగారం ప్రధాన ద్వారం వద్ద గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రచారాన్ని చేపట్టారు. విశాఖ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం ఇండియా వేదిక సిపిఐ అభ్యర్థి అత్తిలి విమలకి కంకి కొడవలి, విశాఖ పార్లమెంట్ అభ్యర్థి పి సత్యారెడ్డిలను హస్తం గుర్తులకు ఈవీఎంలో రెండింటికి 4 వ నెంబర్లలో ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారానికి రెండు రోజులే గడువు

ఓటర్లకు నోట్లు పంపిణీలో అభ్యర్థులు

వినూత్న రీతిలో ప్రచారాలు చేపట్టిన అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులే గడువు ఉంది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం గడువు ఉండడంతో అభ్యర్థులు ఉన్న ఈ రెండు రోజులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గత రెండు నెలలుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అభ్యర్థులకు ఆఖరి అంకం దశకు చేరుకున్నారు. ఈనెల 13 సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అభ్యర్థులు ఇక తాయిలాల పంపకంలో తల మునకలై, అర్ధరాత్రి తమ అనుచర వర్గంతో ఓటరు స్లిప్పులతో ఇంటింటికి వెళ్లి డబ్బులు పంపిణీలో మునిగి తేలి పోతున్నారు. ప్రతి అభ్యర్థి వందల సంఖ్యలో ప్రచార వాహనాలను వాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో బాకా ప్రచారాన్ని విస్తృతంగానే నిర్వహించారు. వినూత్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తించారు. దోశలు వేస్తూ, ఇస్త్రీ చేస్తూ, ఇటికలు మోస్తూ, చెత్తలో ఊడుస్తూ, అనేకమంది కాళ్లకు నమస్కారాలు చేస్తూ ఓటేయమని ప్రాధేయపడుతూ అభ్యర్థులు పడరాని పాట్లు పడి ప్రచారాన్ని నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా పగలు, సాయంత్రం, రాత్రి 10 గంటల వరకు ప్రచారం నిర్వహిస్తూ, అనేక కుల, వర్గ సమావేశాలు నిర్వహిస్తూ, ప్రార్థనా మందిరాలు వద్ద పూజలు చేయిం చుకుంటూ, గెలువు కోసం ప్రతి అభ్యర్థి అనేక చోట్ల విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఇక కొంతమంది అభ్యర్థుల కుటుంబ సభ్యులకు కూడా ఇంటిల్లపాది తమదైన శైలిలో ప్రచారాన్ని ఇంటింటికి తిరిగి చేపట్టారు. మరి కొంతమంది అభ్యర్థులకు సినీ తారలు, క్రీడాకారులు, సెలబ్రిటీలు సైతం ప్రచారం నిర్వహించారు. శుక్ర, శనివారం ప్రచారం నిర్వహిస్తే ఇక ఎన్నికల నిర్వహణ పూర్తయినట్లేనని అభ్యర్థులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో పాటు బిజెపి నేతలు, సీపీఐ, సిపిఎం వంటి పార్టీ అధినేతలు కూడా విశాఖలో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. విశాఖ జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో ప్రతి వాడలో రాజకీయ ప్రచారాన్ని హోరెత్తించారు. రాజకీయ ప్రచారానికి కూలీలుగా ఉపాధి దొరికిన వారందరికీ మరో రెండు రోజులతో విరామం ఏర్పడుతుంది.

వేసవి కాలంలో పనులు లేక అల్లాడిపోతున్న పేదలకు, కార్మికులకు రాజకీయ ఎన్నికల ప్రచారంతో ఉదయం ఒక ప్రచారానికి వెళ్లి రూ.200 తీసుకువస్తే సాయంత్రం మరో రాజకీయ పార్టీ ప్రచారానికి వెళ్లి మరో రూ.200 తీసుకువచ్చి ఉపాధి పొందేవారు. ఇక ఆదివారం నుండి ఎన్నికల ప్రచార కార్యకర్తలుగా వారికి ఉపాధి కూడా కరువు కానుంది. మొత్తానికి ఎన్నికల ప్రచారం వినూత్న రీతిలో వివిధ రూపాల్లో ఓటర్లను ఆకర్షించేలా చేసినప్పటికీ, ఓటర్లు అభ్యర్థులు ఎన్ని కుస్తీలు పడిన, ఎన్ని కుయుక్తులు చేసిన తాము అనుకున్న వారికే ఓటు వేస్తారనేది నగ్నసత్యంగా మారింది. ఓటుకు నోటు అధిక ప్రభావం చూపుతోందని ఆశించిన వారికి ఓటర్లు తగిన రూపంలో తీర్పునిస్తారని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి విమలను గెలిపించండి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: విశాఖ పశ్చిమ శాసనసభ నియోజకవర్గంలో ఇండియా వేదిక కాంగ్రెస్, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు, భారత్ బచావోతో పాటు పలు ప్రజా సంఘాలు బలపరచిన సీపీఐ అభ్యర్థి అత్తిలి విమలకి కంకి కొడవలి, విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పి.సత్యారెడ్డికి హస్తం గుర్తుకి ఈవీఎంలలో 4వ నెంబరు వద్ద బటన్ నొక్కి ఓట్లు వేయాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, కార్మిక హక్కులు కాపాడుకోవడానికి సిపిఐ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇండియా కూటమికి చెందిన సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బీఎస్పీ అభ్యర్థి భాగం గడపగడపకు ప్రచారం

విశాలాంధ్ర - భీమిలి: గడపగడపకు బీఎస్పీ ప్రచారంలో భాగంగా భీమిలి నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బాగం గోపాలరావు పర్యటించారు. రేఖవాణిపాలెం, మామిడిపాలెం, బ్యాంకు కాలనీ, మూలకుద్దు, సంతపేట తదితర గ్రామాలలో తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఓటు హక్కు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి పవిత్రమైన హక్కు అని ఓటును నోటుకు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కును కోల్పోతామని అన్నారు. స్థానిక నాయకుడైన తనకు బహుజన సమాజ్ పార్టీ అయినా ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుందాం: బీవీ రాఘవులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ రక్షణకై సీపీఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని అమరవీరుల స్థూపం వద్ద బహిరంగ సభను గురువారం నిర్వహించారు. ఈ సభలో బీవీ రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రం లోని దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయని గడచిన మూడు సంవత్సరాలుగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆది నారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కును రక్షించుకోవడానికి తమ ఓటు ద్వారా మద్దతు తెలిపి ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గాజువాక సిపిఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పి.సత్యారెడ్డి, సీపీఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, నాయకులు ఎం.రామారావు, జె.అయోధ్యరామ్, పి.శ్రీనివాసరాజు, యు.రామస్వామి, ఆర్.కె.వి. కుమార్, జగన్, రాంబాబు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో గర్భిణీలకు తనిఖీలు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పీఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా వైద్య అధికారి డాక్టర్ గంగు నాయుడు ఆధ్వర్యంలో గర్భిణీలకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య ఉచితంగా గర్భిణీలకు వైద్య సేవలు అందించారు. హై రిస్క్ గర్భిణీలకు అవసరమైన చికిత్సను అందించారు. మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 70 మంది గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా గాయత్రి వైద్య కళాశాల యాజమాన్యం అందరికీ ఉచితంగా ప్రోటీన్ పౌడర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్, పార్వతమ్మ, ఫార్మసీ ఆఫీసర్ జయకుమార్, ల్యాబ్ టెక్నిషియన్ ఈశ్వరరావు, గాయత్రి వైద్య కళాశాల ప్రతినిధులు మామిడి పద్మారావు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర - మర్రిపాలెం: యాదవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి పిల్లా రమా కుమారి చెప్పారు. జీవీఎంసీ 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్ ఆధ్వర్యంలో కొత్త నక్కవానిపాలెం వైసిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యాదవుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిందంటే యాదవులే ముఖ్య కారణమని, రైతుల కోసం, యాదవుల కోసం, ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే గణబాబు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ని, విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి బంగారు రాజు, ఉరుకూటి శారద, పైడిరాజు, ఎంకినాయుడు నాయుడు, శ్రీను, రమణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు: మాజీ జెడి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తర నియోజకవర్గంలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని జై భారత్ నేషనల్ పార్టీ విశాఖఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి జెడి లక్ష్మీనారాయణ అన్నారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని విశాఖ కేంద్రంగా గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని ఆయన అన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పుడే మాదకద్రవ్యాలకి దూరంగా ఉంటారని తద్వారా ఉన్నత భవిష్యత్తును ఏర్పరచుకోవచ్చని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత యువతకి పెద్దపీట వేయడం జరుగుతుందని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో నియోజకవర్గ మేనిఫెస్టో తయారు చేశామని ఆ మేనిఫెస్టో అమలుపరిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా ఉత్తమ నియోజకవర్గంగా పేరు పొందుతుందని ఆయన తెలిపారు. మార్పుకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నేషనల్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గణబాబును కలసిన అధినేత ఆళ్ల సతీష్

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి పిజీవీఆర్ నాయుడు (గణబాబు)ను లక్ష్మీ సన్యాసిరావు చారిటబుల్ ట్రస్టు అధినేత ఆళ్ల సతీష్ బాబు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే గణబాబును మరోసారి గెలిపించడం ద్వారా మరింతగా అభివృద్ధి సాకారం కాగలదని సతీష్ బాబు అభిప్రాయపడ్డారు.

చందనోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున గురువారం సాయంత్రం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ.రవి శంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం ఈవో శ్రీనివాస మూర్తి, ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా కొండ దిగువున తొలి పావంచ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మినీ బస్సు ద్వారా కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుగంధ పరిమళ చందనం సిద్ధం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారికి చందనం సమర్పణ సంప్రదాయబద్ధంగా నిర్వహిం చేందుకు ఆలయ వర్గాలు సన్నాహాలు పూర్తి చేశాయి. ఆ మేరకు ఇప్పటికే అరగదీసి సిద్ధం చేసిన 125 కిలోల చందనం ముద్దలో అర్చకులు గురువారం సుగంధ ద్రవ్యాలను మిళితం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జి.శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శనివారం వేకు వజామున ఆరాధనలో భాగంగా స్వామికి చందన సమర్పణ జరుగును. అందుకోసం చందనంలో కుంకుమపువ్వు, జవ్వాది, కస్తూరి, కసూర్తి పసుపు, పచ్చకర్పూరం వంటి 60 రకాల సుగంధ ద్రవ్యాలను మిళితం చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ చీఫ్ సెక్రటరీ జవహర్ పరిశీలించారు. నేటి రాత్రి అష్టోత్తర శత కలసాభిషేకం తరువాత చందనాన్ని స్వామికి అద్దుతారు. ఈ కార్యక్రమానికి త్రిదండి చినజీయర్ స్వామి హాజరు కానున్నారు. స్వామివారి నిత్యాన్న ప్రసాద పథకానికి అక్షయ ఆసుపత్రి యాజమాన్యం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్‌కు రూ.4 లక్షల విరాళం అందజేశారు.

గీతంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - మధురవాడ: రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 100 మంది వైద్య విద్యార్థులు హాజరై రక్తదానం చేశారు. ఎన్.టి.ఆర్. రక్తనిధితోపాటు జిమ్సర్ రక్తనిధి వైద్యబృందం హాజరయ్యారు. జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం అవసరాన్ని వివరించారు. ఏటా దేశంలో 5 కోట్ల యూనిట్‌ల రక్తం అవసరం ఉండగా 2.5 రక్తం మాత్రమే అందుబాటులో ఉందన్నారు. స్వచ్ఛంద రక్తదానం కోసం ప్రజలు ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితులలో వారి ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. గీతం ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, జిమ్సర్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు, జిమ్సర్ బ్లడ్ బ్యాంక్ అధికారిణి డాక్టర్ అంజు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

తూర్పులో ఎంవీవీకి మద్దతుగా ప్రచార ర్యాలీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకి మద్దతుగా ఆయన సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి, ముళ్ళపూడి శరత్ గురువారం ఆరిలోవ లాస్ట్ బస్సు స్టాప్ నుంచి టీఐసీ పాయింట్, పాత డైరీ ఫారం, ఆదర్శనగర్, జోడుగుళ్లపాలెం, విశాలాక్షినగర్, కైలాసగిరి జంక్షన్ మీదుగా లాసెన్స్ బే కాలనీ వైసీపీ క్యాంప్ కార్యాలయం మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. వారు ప్రచార రథంపై అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని స్థానికులను దారిపొడుగునా అందర్నీ అభ్యర్థించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా విశాఖ పరిపాల రాజధాని కావాలన్నా మరలా ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th september 2018, of Hon'ble supreme court in WP (Civil) No 536 of 2011 (Public interest foundation & Ors. vs. Union of india & Anr)
Name and address of candidate: **ATTILI VIMALA**
Name of the political Party: **Communist Party of india (CPI).**
(Independent candidates should write "Independent" here)
Name of Election: Andra Pradesh General Election.
Name of Constituency: No.24 Visakhapatnam West Assembly Constituency.
I **ATTILI VIMALA** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

పట్టిక

(a)	FIR నంబర్‌తో సంబంధిత పోలీస్ స్టేషన్ పేరు మరియు చిరునామా	CR No 319/2017 II టౌన్ పోలీస్ స్టేషన్, విశాఖపట్నం	CR No 596/2017 III టౌన్ పోలీసు స్టేషన్ విశాఖపట్నం	CR No 352/2016 ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్, విశాఖపట్నం
(b)	కోర్టు పేరుతో కేసు సంఖ్య	సిసి నెం.2695/2021 IInd Acm కోర్టు విశాఖపట్నం	సిసి నెం.434/2018 IIIrd AJCJ కోర్టు విశాఖపట్నం	సిసి నెం.208/16 IIIrd Acm కోర్టు విశాఖపట్నం
(c)	ప్రమేయం ఉన్న సంబంధిత చట్టాలు/కోడ్‌ల సెక్షన్ (లు) (విభాగం యొక్క సంఖ్యను ఇవ్వండి, ఉదా IPC యొక్క సెక్షన్...మొదలైనవి)	u/s 143, 269 435 IPC	U/sec 143, 188, 341, 353 R/w 34 IPC	Sec 341, 283, R/w 34 IPC
(d)	నేరం యొక్క సంక్షిప్త వివరణ	పౌర హక్కుల కోసం ధర్నా నిర్వహించగా ఇతర ప్రజా సంఘాల నేతలతో కలిపి నమోదైనవి	అందాల పోటీలను నిర్వహణను నిరసిస్తూ మహిళా సంఘాలు నిర్వహించిన ఆందోళన సందర్భంగా నమోదైనవి	ప్రత్యేక హోదా కోరుతూ ప్రజాప్రతినిధుల వైఖరిపై ఆందోళనలో పాల్గొన్న సందర్భంగా నమోదైనవి
(e)	అభియోగాలు రూపొందించబడినవా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	అవును	అవును	అవును
(f)	పైన (e)కి సమాధానం అవును అయితే, ఛార్జీలు రూపొందించబడిన తేదీని తెలియజేయండి	25-10-2017	29-10-2017	11-09-2016
(g)	ప్రొసీడింగ్స్‌కు వ్యతిరేకంగా పునర్విమర్శ కోసం ఏదైనా అప్పీల్/దరఖాస్తు దాఖలు చేయబడిందా (అవును లేదా కాదు అని పేర్కొనండి)	కాదు	కాదు	కాదు

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజీ : 2
శుక్రవారం 10, మే 2024

కదిలి వచ్చిన మిందె గ్రామం

ఎన్నికల ప్రచారంలో అధిక సంఖ్యలో పాల్గొన్న జనం

విశాలాంధ్ర - గాజువాక: మరికొద్ది గంటల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగియనుంది. నియోజకవర్గ ఇప్పటికే చుట్టి వచ్చిన మంత్రి అమర్నాథ్ తన స్వగ్రామమైన మింది గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొనేందుకు మింది గ్రామమంతా కదిలి వచ్చింది. అధిక సంఖ్యలో మహిళలు అమర్నాథ్ నడిచారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటూ మహిళలు హారతులు పట్టి దీవించారు. మంత్రి అమర్నాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ తనకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ మింది గ్రామానికి తన తాత అప్పన్న తండ్రి గుర్నాథరావు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి వీరిద్దరు కారకులని చెప్పారు. తన తండ్రి తాత పేరు నిలబెట్టే విధంగా పనిచేస్తానని అమర్నాథ్ ఈ సందర్భంగా చెప్పారు. గాజువాకలో తన విజయం మొదలవ్వాలని అమర్నాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, వైసీపీ సీనియర్ నాయకులు గుడివాడ అప్పల రామ్మూర్తి, 68 వార్డు కార్పొరేటర్ అనూష లతీష్, అమర్నాథ్ భార్య హిమ గౌరీ, ఆయన సోదరి సురేఖ, ఈటి శ్రీరాములు, ఈటి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి అనేది ప్రజల ఆకాంక్ష

విశాలాంధ్ర- భీమిలి: సొంత కుటుంబానికే న్యాయం చేయలేని వ్యక్తి.. రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఉద్దేశించి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. భీమిలి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా రామ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయలక్ష్మి కుమారుడు వైఖరి నచ్చక అమెరికా వెళ్లిపోయారన్నారు. మరోవైపు రక్తం పంచుకు పుట్టిన సోదరి షర్మిల ఏకంగా వేరే పార్టీలోకి వెళ్లి తన అన్న వైఖరిని ఎండ గడుతున్నారన్నారు. ఇక సొంత చిన్నాన్న (వైయస్ వివేకానంద కుమార్తె) కుమార్తె సునీత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిని అసహ్యించుకుంటున్నారన్నారు. మొత్తంగా చెప్పాలంటే జగన్ కుటుంబ సభ్యులే అతనికి ఓటు వేయుద్దని చెప్తున్నారని రామ్ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ఓటర్లలోనే మార్పు వచ్చినప్పుడు.. రాష్ట్రంలో మిగిలిన 174 నియోజకవర్గాలలో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ

విలేకరుల సమావేశంలో గంట నూకరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ వప్పుర్ నికుంజ, బొల్లినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు శిక్షణ నైపుణ్యంలో పోర్టు సహకారం

విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ అంగముత్తు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నిరుద్యోగ యువతకు ఆధునిక సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సాంకేతిక అంశాలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీటైం అండ్ షిప్ బిల్డింగ్ (సెమ్స్) విశాఖపట్నం పోర్టు అథారిటీ సంయుక్తంగా శిక్షణను ఇస్తున్నాయి. ట్రైనింగ్‌లో భాగంగా విద్యార్థులకు ఇన్ వేన్ట్రీ కంట్రోలర్, కొరియర్ సూపర్ వైజర్, వేర్ హౌస్ ఎగ్జిక్యూటివ్, సీఎన్సి మేషీన్ ఆఫరేటర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్ వంటి విభాగాలలో శిక్షణను ఇచ్చారు. మొదటి విడతగా మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకుని 25 మంది విద్యార్థినులకు ఇన్ వెంటరి కంట్రోలర్ కోర్సులో మార్చ్ 1 నుంచి 30 ఏప్రిల్ వరకూ 60 రోజుల పాటు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా కోర్సు పూర్తి చేసుకుని ఉపాధి పొందిన విద్యార్థినులను పోర్టు చైర్ పర్సన్ ప్రసంశించారు. వారందరికీ పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించాలని తద్వారా సమీప పట్టణాల్లో ఉపాధి పొందేలా కృషి చేయాలని సూచించారు. సెమ్స్ విభాగాధిపతి మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసిన 25 మందిలో 17 మంది హైదరాబాద్‌లోని పేరున్న సంస్థల్లో ఉపాధిని పొందారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోర్టు డెప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు సెమ్స్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి, బొడ్డపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు సాడి ముత్యాలరెడ్డి, సాడి నరేష్, గుడ్ల రామారావు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కుటుంబ సభ్యులు టీడీపీలోకి చేరారు. ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గురువారం పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమికి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జూన్ 9 న ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని చెప్పారు. పార్టీని గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో సాడి నరేష్, సాడి అప్పారావు, చుక్క రమణ, వై.మోహన్, తొణంగి రామారావు, డి రవికుమార్, ఎం.తిరుపతిరావు, నర్సింగ్, రాము, రవితేజ సహా 50 కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో భీమిలి పార్టీ ఇంచార్జీ కోరాడ రాజబాబు, కొయ్య ప్రసాదరెడ్డి, చెన్నా నర్సింగరావు, కంచరాపు శ్రీనివాసరావు ఎంపీటీసీ పదాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఎస్‌కే ఫైనాన్స్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ఎస్‌కే ఫైనాన్స్ తాజాగా ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి సెబీకి ముసాయిదా డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని సమర్పించింది. ఐపీవో కింద ఈక్విటీ షేర్ల (రూ. 1 ముఖ విలువ) జారీ ద్వారా రూ. 2,200 కోట్ల వరకు నిధులు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. క్రిసిల్ నివేదిక ప్రకారం, నిర్వహణలోని ఆస్తులపరంగా (ఏయూఎం) 2021-2023 ఆర్థిక సంవత్సరాల మధ్యకాలంలో వాహన రుణాల విభాగంలో, ఎంఎస్‌ఎంఈ రుణాల విభాగంలో, పోటీ సంస్థలతో పోలిస్తే అత్యంత వేగంగా వృద్ధి చెందిన ఎస్‌కే ఫైనాన్స్ లిమిటెడ్ 1994లో ఏర్పాటైంది. రాజేంద్ర కుమార్ సేటియా, యష్ సేటియా మరియు రాజేంద్ర కుమార్ సేటియా హెచ్‌యూఎఫ్ ఈ సంస్థకు ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఆఫర్‌లో భాగంగా రూ. 500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ కింద (ఓఎఫ్ఎస్) రూ. 1,700 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు.

అందుబాటులో ఉంటా ఆదరించండి

వైసీపీ ఉత్తర ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మీ అందరికీ అందుబాటులో ఉంటా నన్ను ఆదరించి గెలిపించండని విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అన్నారు. జీవీఎంసీ 55వ వార్డు కార్పొరేటర్ కేవిఎన్ శశికళ ఆధ్వర్యంలో ధర్మానగర్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మీ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను నా వంతు కృషిగా పరిష్కరించడమే కాకుండా ఈ ఉత్తర నియోజకవర్గాన్ని ఒక ఉత్తమ నియోజక వర్గంగా తీర్చిదిరానికి సుమారు రూ. 435 కోట్ల రూపాయల రూపాయలు విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆలోచించి ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు , 55 వార్డ్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదీప్ ప్రచారానికి అడుగడుగునా జననీరాజనం

విశాలాంధ్ర - పెందుర్తి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు నత్త నడకన సాగిన అదీప్ ప్రచారం ఒక్కసారిగా జోరందుకుంది. అందుకు తగ్గట్టుగానే ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. అడుగడుగునా ప్రజలు జననీరాజనం పలుకుతున్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపురం, చింతలగ్రహారం, గవరపాలెం, చీమలాపల్లి తదితర గ్రామాలలో రోడ్ షో నిర్వహించగా ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికి నుదుట కుంకుమ దిద్ది మద్దతు పలుకగా, యువకులు పూల వర్షం కురిపించి సంఘీభావం ప్రకటించారు. అడుగడుగునా జయహొ అదీప్ అంటూ నినాదాలతో ప్రజలు హెరాత్తించగా వైసిపి నాయకులు మురిసిపోయారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి అదీప్ రాజ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు. గతంలో ఏ ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబు అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ 95 వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు వైసిపి నాయకులు చిప్పల చందు, సంతోష్ కుమార్, జోబుదాస్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణుకుమార్ రాజు వైరాగ్యం

ఓటమి ఖాయమని తెలిసి ఇంటికే పరిమితం
టీడీపీ, జనసేనలను కలుపుకోని వైనం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ప్రజల మధ్య నుంచి వచ్చినవాడు, వారి సాధకబాధలు తెలిసినవాడు ప్రజా నాయకుడు అవుతాడు. డబ్బు సంచులు పట్టుకుని పార్టీలో చేరి రాత్రికి రాత్రే నాయకుడిగా మారిన వారు ఎక్కువకాలం మనుగడ సాగించలేరు. వివేకవంతులైన ఓటర్లు ఇలాంటి బ్యాక్ డోర్ పొలిటిషియన్లను, ప్రజాసేవను కూడా వ్యాపారంగా మార్చే నాయకులకు చరమగీతం పాడేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు. ఉత్తర నియోజకవర్గం బిజెపి అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు ఇదే కోవకు చెందుతారు. 2014 సంవత్సరంలో విష్ణుకుమార్ రాజు హఠాత్తుగా వెలుగులోకి వచ్చారు. రాత్రికి రాత్రే రాజకీయ నాయకుడి అవతారం ఎత్తారు. ఆ ఏడాది టీడీపీతో పొత్తు వల్ల ఆయన అనూహ్యంగా విజయం సాధించారు. విష్ణుకుమార్ రాజు సత్తా 2019లో తేటతెల్లమైంది. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో 18,790 ఓట్లు మాత్రమే రావడంతో నాలుగవ స్థానంలో నిలిచారు.

కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు

ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ టీడీపీ, జనసేనతో ఉన్న పొత్తు వల్ల గెలిచేస్తానని ధీమాతో బలవంతంగా బీజేపీ నుంచి సీటు తెచ్చుకున్నారు. ఒంటరిగా పోటీ చేసినప్పుడు ఆయన సత్తా ఏంటో తెలుసుకున్న బీజేపీ నాయకత్వం సీటు నిరాకరించింది. ఒకానొక సమయంలో టీడీపీలో చేరిపోయి సీటు సంపాదిద్దామని భావించారు. సరే మరొక అవకాశం ఇద్దామని బీజేపీ నాయకత్వం సీటు కేటాయించింది. ఈయన అహంకారం, మాట తీరు నచ్చక టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారానికి దూరంగా ఉన్నారు. బీజేపీ కార్యకర్తలు కూడా విష్ణుకుమార్ రాజు గెలిచే అవకాశం లేదని కుండబద్దలు కొడుతున్నారు. ఒక వైపు కేకే రాజు అనుహ్యంగా దూసుకుపోతుండంతో ఆ సామాజిక వర్గం ప్రజలు కూడా ఆయ నకే మద్దతుగా నిలిచారు. గత ఐదేళ్లలో కేకే.రాజు ప్రజల మధ్యే ఉన్నారు. విష్ణు కుమార్ రాజు మాత్రం ఈ ఐదేళ్ళు ఎక్కడా కానరాలేదు. ఓటర్లు అతని వ్యవహారశైలి నచ్చక పోవడంతో ప్రచారంలో కూడా సరైన స్పందన లభించట్లేదు. దీంతో ఇక ఓటమి తప్పదని గ్రహించి ప్రచారానికి దూరంగా కార్యాలయానికి, ఇంటికే పరిమిత మవుతున్నారని తెలుస్తోంది. ఆయన అహంకారానికి తగ్గట్టే కార్యాలయంలో ఎన్నికల వ్యవహారాలు చూసేవారు సైతం అలాగే వ్యవహరిస్తున్నారు. ఏది అడిగినా సరైన సమాధానం చెప్పకపోవడం, నోటితో కాకుండా చేతులతో పొమ్మని సైగలు చేయడంతో కార్యకర్తలు కూడా విసిగిపోతున్నారు. విష్ణుకుమార్ రాజు బిజినెస్ కార్యాలయం సిబ్బందే ఇక్కడ అంతా అజమాయిషీ చెలాయిస్తున్నారు. కాట్ల అనే వ్యక్తి మనుషులతో మాట్లాడడానికి సైతం ఇష్టపడట్లేదు. ఏదీ అడక్కముందే బయటకు పొమ్మని ఈయన సైగలు చేస్తుండడంతో నాయకులంతా కార్యాలయానికి రావడం మానుకున్నారు. పార్టీ ప్రచార కార్యాలయంలో సిబ్బంది కూడా ఇదే తీరు. దీంతోజనసేన, టిడిపి నాయకులు పార్టీ కార్యాలయం దరిదాపుల్లోకి రావట్లేదు. బిజెపి నాయకులు ఒక్కరు కూడా కార్యాలయం మెట్లు ఎక్కిన దాఖలాలు లేవు. దీని ప్రభావం ప్రచారం మీద, ఆయన గెలుపు మీద చూపిస్తుందనేది స్పష్టమవుతుంది. ఎన్నికలు జరగకముందే, ఎమ్మెల్యేగా గెలవక ముందే వీళ్ల ప్రవర్తన ఇలా ఉంటే, ఇంక గెలిచాక ఇంకెలా ఉంటుందోనని ఓటర్లు చర్చించుకుంటున్నారు. నాయకుడిగా ఏమాత్రం ప్రజల్లో పలుకుబడి లేని వ్యక్తి ఎన్నికల్లో ఎలా గెలుస్తాడని గుసగుసలాడుకుంటున్నారు. ప్రచారంలో ప్రజల నుంచి అంతంతమాత్రంగా స్పందన ఉండడంతో ఆయన ఓటర్ల మధ్యకు వెళ్లడం మాను కున్నారు. రాను రాను విష్ణుకుమార్ రాజు శిబిరంలో కార్యకర్తలు కూడా పల్చబడి పోవడం ఆయన ఓటమికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఎవరైనా కలవడానికి వెళ్లినా ఈనెల 15 తర్వాతే కలుస్తారని, సారు విశ్రాంతిలో ఉన్నారని వారు పీఏలు చెప్పడం కొసమెరుపు.

లక్ష్మీపురం గ్రామంలో హోరెత్తిన గంటా ప్రచారం

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో తెదేపా, జనసేన, భాజపా కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. భారీ గజమాలతో గ్రామస్థులు సత్కరించారు. దారి పొడవునా పూల వర్షం కురిపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు పట్టి నీరాజనాలు పలికారు. కిలో మీటర్ మేర గంటా ప్రచారరథం వెంబడి కూటమి నాయకులు, కార్య కర్తలు, ప్రజలు పాదయాత్రతో పాల్గొని కోలాటాలు, తప్పుడుగుళ్ళు, తీన్మార్ డప్పులు, కళ్ళు మిరుమిట్లు గొలిపే బాణాచంచా నడుమ మహిళలు, యువత కేరింతలు మధ్య ఎన్నికల ప్రచారం జరిగింది. తదుపరి సింగనబంధ, నారాయ ణరాజుపేట, కృష్ణంరాజుపేట గ్రామాల్లో కూడా గంటా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిరంతరాయంగా సాగింది. ఆయా గ్రామాల్లో ప్రజలు కూటమి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రచారాన్ని విజయోత్సవము చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామంలో అడుగుపెట్టిన దగ్గర నుంచి మీరు చూపించిన అభిమానము జీవితంలో మరవలేను అని గతంలో నేను భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టినపుడు మీ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడము జరిగిందన్నారు. ముఖ్యంగా మజ్జివలస జంక్షన్ నుండి లక్ష్మీపురం, సింగనబంధ మీదగా నారాయణరాజుపేట వరకు బిటి రోడ్డు నిర్మాణం, లక్ష్మీపురం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు, అంగన్వాడీ, భవనాలు, వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణాలు, వాటర్ ట్యాంక్ నిర్మాణాలు, కమ్యూనిటి భవనాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు మన తెదేపా ప్రభుత్వంలో జరిగాయని చెప్పారు. మరల మీరు 13వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను గంటా అభ్యర్థించారు. స్థానిక లక్ష్మీపురం తెదేపా సీనియర్ నాయకులు గాదు తాతినాయుడు మాట్లాడుతూ మజ్జివలస, నారాయణరాజుపేట, సింగనబంధ, గ్రామాల్లో ఇనాం భూముల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్లింగ్ యాక్ట్ వలన గ్రామాల్లో రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని తెలిపారు. దీనికి గంటా సంధిస్తూ రాబోయే మన ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటేనే ల్యాండ్ టైటిలింగ్ అక్టును రద్దు చేస్తాము అని హామీ ఇచ్చారు. అలాగే అవంతి శ్రీనువాసరావు గాదు వెంకటప్పుడు ఆయన వర్గం నాయకులను గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వచ్చి శాసనసభ సభ్యుడిగా ఉండి తొడ గొట్టి అసత్యాలు మాట్లాడుతూ వెంకటప్పుడు వర్గం మోసం చేశారంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన సర్పంచ్ పదవీ హామీలు మీరు అమలు చేయకుండా మీరు మోసం చేసి తిరిగి అబద్దాలు మాట్లాడుతున్నారని, మమ్మలిని పార్టీ మారి వెన్నుపోటు పొడిచినట్లు మాట్లాడుతున్నారని, మరి మీరు ఎన్ని పార్టీలు మారారు మరి మీరు వెన్నుపోటు దారులు కాదా అని తాతినాయుడు అవంతిని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఉండి అసత్యాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావుతో పాటు ఇంచార్జ్ కోరాడ రాజబాబు, బీజేపీ ఇన్చార్జి కంటుభుక్త రామానాయుడు, విశాఖపట్నం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఛైర్మన్ గాదు వెంకటప్పుడు, మండల పార్టీ అధ్యక్షుడు డిపిఎన్ రాజు, తేదేపా నాయకులు సరగడ అప్పారావు, లక్ష్మీపురం తెదేపా అధ్యక్షుడు బోని వెంకటరమణ, సీనియర్ నాయకులు గాదు తాతినాయుడు, కరుభుక్త ఆదినారాయణ, కనకల సూరిబాబు, మొకర పైడినాయుడు, కనకల వెంకటరమణ, కరుభుక్త అప్పలరాజు, కంటుభుక్త సత్తిబాబు, కనకల సూరిబాబు, కనకల ఆదినారాయణతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వైద్యరంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటుపడతా

పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝూన్సీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మానవ సేవయే మాధవ సేవ అనుకుంటూ సేవ చేస్తున్న వైద్యాలయాలే ఆధునిక దేవాలయాలని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. విద్యా, వైద్య రంగంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని పని చేస్తున్నాయని అని అన్నారు. విశాఖ నగరంలోని ప్రైవేట్ హోటల్లో గురువారం నాడు వైద్యరంగంలోని మేధావులు, ప్రముఖులు, నిష్ణాతులతో జరిగిన సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వచ్చే ఆదాయంలో యాభై శాతానికి పైగా ఆరోగ్యకరమైన అవసరాలకి ఖర్చు చేస్తున్నారన్న అంశాన్ని పరిగణనలోకి తీసుకుని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని దానిని జగన్మోహన్ రెడ్డి మరింత విస్తరించాలని ఆమె అన్నారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమంది ప్రాణం పోసిన వైద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి అందరికీ విస్తృతమైన వైద్య సదుపాయాలు అందలే చూసిన దార్శినికులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, అంతేకాకుండా గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వపరంగా భర్తీ చేసిన ఉద్యోగాల్లో అత్యధిక శాతం వైద్య ఆరోగ్య రంగానికి సంబంధించినవే ఉన్నాయంటే ఈ రంగానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో స్పష్టమవుతోందని అవుతుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా వైద్య రంగం, డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమెకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. వాటిపై స్పందిస్తూ ఆసుపత్రులకు గుర్తింపు, డాక్టర్లపై పెరుగుతున్న వత్తిడి తదితర అంశాలపై తప్పకుండా దృష్టి సారిస్తానని, వైద్య రంగాన్ని పరిరక్షించేందుకు చేతనైనంత సహాయం చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

విశాఖ, ఉత్తరాంధ్ర పురోభివృద్ధికి పాటుపడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఆయన ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓటు రూపంలో ఆశీర్వదించాలని, ఇక్కడి ఆడపడుచుగా పార్లమెంటులో మరోసారి గళం విప్పేందుకు అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య రంగంలో ప్రముఖులైన డాక్టర్ జయచంద్ర నాయుడు, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ పాపారావు, డాక్టర్ శిరీష, డాక్టర్ శశి ప్రభ, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరంలో త్రిముఖ పోటీ

ఇద్దరు రాజుల మధ్య ఓ మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తర నియోజకవర్గంలో ఇద్దరు రాజుల మధ్య ఓ మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పోటీతో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రధాన అభ్యర్థుల ముగ్గురు పోటీ చేయడంతో ఈ నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారింది. మేధావులు అంతా ఉత్తర నియోజకవర్గం పైనే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జై భారత్ పార్టీ నుండి పోటీ చేస్తున్న లక్ష్మీనారాయణ ప్రభావం ఏ రాజు పై పడుతుందా అని అంచనాలు వేస్తున్నారు. 2009 లో కొత్తగా ఏర్పడిన ఈ నియోజకవర్గంలో నియోజకవర్గ పరిధిలో 2, 22,478 మంది ఓటర్లు ఉండగా, కాంగ్రెస్ పార్టీ నుండి టి. విజయ్ కుమార్ 5,523 ఓట్ల మెజారిటీతో ప్రజారాజ్యం నుంచి పోటీ చేసిన సిరీనా రెహమాన్ పై విజయం సాధించారు. 2014 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పి విష్ణుకుమార్ రాజు పోటీ చేయగా వైసిపి నుండి చొక్కాకుల వెంకటరావు పోటీ చేశారు. 18,240 ఓట్ల మెజారిటీతో విష్ణుకుమార్ రాజు గెలుపొందారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన పార్టీలు విడివిడిగా పోటీ చేసిన నేపథ్యంలో టిడిపి నుండి గంటా శ్రీనివాసరావు విజయం సాధించారు. బిజెపి నుండి విష్ణుకుమార్ రాజు, జనసేన నుండి పసుపులేటి ఉషా కిరణ్, వైసీపీ నుండి కేకే రాజు పోటీ చేశారు. ప్రస్తుత 2024 ఎన్నికల్లో టిడిపి ,బిజెపి, జనసేన కూటమి అభ్యర్థిగా మరోసారి విష్ణుకుమార్ రాజు పోటీలో ఉన్నారు. ఒక వైసీపీ నుండి మరోసారి కేకే రాజు పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి జై భారత్ పార్టీ తరఫున సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ బరిలోకి దిగారు. లక్ష్మీనారాయణ గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఉత్తరంలో లక్ష్మీనారాయణ ప్రభావం కూడ గట్టిగానే కనిపిస్తుంది.